విశాలాంధ్ర గుంటూరు జిల్లా

టీడీపీలోకి వైసీపీ కార్యకర్తలు చేరిక

విశాలాంధ్ర-పొన్నూరు : పట్టణం ఏడవ వార్డు సాయి నగర్‌కు చెందిన పలు కుటుంబాల వారు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. ఆదివారం పొన్నూరు టీడీపీ కార్యాలయంలో అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. టీడీపీ ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలకు ఆకర్షితులమై టీడీపీలో చేరినట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ చొరవతోనే అబ్రహం రచనలకు జీవం

-సినీ నటుడు జీవా

విశాలాంధ్ర, తెనాలి : మరుగున పడుతున్న నూతక్కి అబ్రహం రచలను ప్రభుత్వం చొరవ తీసుకొని వెలుగులోకి తేవాలని సినీ నటుడు జీవా అన్నారు. ఈస్టర్ పండుగ సందర్భంగా కొలకలూరులోని సమాధులు తోటలో మధురకవి నూతక్కి అబ్రహం సమాధి వద్ద ఆదివారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం దళితుడవడంతోనే ఆయన రచనలకు ప్రాధాన్యం లేకుండా పోయిందన్నారు. మత్కుణం, పాపక్షమ రచనలు ఆయనకెంతో పేరు తెచ్చాయని తెలిపారు.

తెనాలిలో ఈస్టర్ పండుగ ప్రార్ధనలు

విశాలాంధ్ర, తెనాలి : బోస్‌రోడ్డులోని క్రీస్తు దేవాలయం టౌన్‌చర్చిలో ఆదివారం ఈస్టర్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. పునరుద్ధాన పండుగ ప్రార్ధనల్లో తెనాలి వైఎస్సార్ సిపి అభ్యర్థి, ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పాల్గొని భక్తులతో కలిసి ప్రార్ధనలు నిర్వహించారు. పాస్టర్లు ఆయనకు ఆశీస్సులు అందజేశారు. ఎమ్మెల్యే శివకుమార్ మాట్లాడుతూ ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, తదితరులను అడహక్ కమిటీ సభ్యులు శాలువా, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ దేవరపల్లి ఏసురత్నం, యామర్తి లెనిన్‌బాబు, దగ్గుమిల్లి సాల్మన్‌రాజు, సంఘ కమిటి సభ్యులు, అత్తోట నాగవేణి, అమృతరాజు తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకులపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-పెదకాకాని: ప్రతి ఒక్కరూ బ్యాంకుల పట్ల అవగాహన కలిగి ఉండాలని రిసోర్స్ పర్సన్ పి రఘురామయ్య అన్నారు . ఆదివారం మండల పరిధిలోని నంబూరు గ్రామంలో ఆర్‌టిడి, ఆర్టిడిస్, ఆర్బిఐ ఆధ్వర్యంలో రైతులకు డిపాజిట్లకు డిపాజిటర్స్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా రఘురామయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పలు పథకాలు బ్యాంకులో అందుబాటులో ఉన్నాయని, రైతులకు చిన్న మొత్తాలలో లోన్స్ అందించే ఎన్నో కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ అందిపుచ్చుకోవాలన్నారు. ఎర్రు సాంబశివరావు, రైతులు, ఖాతాదారులు పాల్గొన్నారు.

యువతకు ప్రాధాన్యత కల్పిస్తాం: పెమ్మసాని

విశాలాంధ్ర-గుంటూరు : టీడీపీ ప్రభుత్వం రాగానే యువతకు రాజకీయ ప్రాధాన్యత కల్పించడంలో కృషి చేస్తానని గుంటూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గుంటూరు జిల్లా టీడీపీ కార్యాలయంలో ఆదివారం జరిగిన విద్యార్థి విభాగం, ఐటీడీపీ సంయుక్త సమావేశంలో ముఖ్యఅతిథిగా పెమ్మసాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు జగన్ పాలనలో టీడీపీ నేతలు అనేక రకాలుగా ఇబ్బందులుపడ్డారన్నారు. నేటి యువత ఉద్యోగాలు లేక ఇతర రాష్ట్రాలకు వలసలు పోయే పరిస్థితి ఈ ప్రభుత్వం కల్పించిందన్నారు. పశ్చిమ అభ్యర్థి పిడుగురాళ్ల మాధవి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి గెలుపు ఎంత అవసరమో అందరికీ తెలుసని, ప్రతిఒక్కరూ ఈ ఎన్నికలను వ్యక్తిగత బాధ్యతగా తీసుకొని పనిచేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ప్రతిపాడు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి బూర్ల రామాంజనేయులు, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మన్నవ వంశీ, జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు రావిపాటి సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పాలిసెట్ ప్రవేశానికి ఉచిత శిక్షణా తరగతులు

విశాలాంధ్ర-తాడేపల్లి: తాడేపల్లి మండలం వడ్డేశ్వరంలోని కేఈఎస్ పాలిటెక్నిక్ కళాశాలలో పాలిసెట్ ప్రవేశానికి ఉచిత శిక్షణ ఇస్తున్నట్టు ప్రిన్సిపాల్ కే.పద్మజా వాణి ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఏప్రిల్ 1 నుంచి 25 వతేదీ వరకు జరుగుతాయని తెలిపారు. పాలిటెక్నిక్ చదవాలనుకున్న విద్యార్థులు శిక్షణా తరగతులకు హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 08645 293145 నెంబరుకు సంప్రదించాలని కోరారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు శిక్షణా తరగతులు జరుగుతాయని ప్రిన్సిపాల్ తెలిపారు.

మార్నింగ్ వాక్ విత్ పెమ్మసాని

విశాలాంధ్ర-గుంటూరు : యాంత్రిక జీవనంలో ప్రతి మనిషికి వ్యాయామం ఎంతో అవసరం. వ్యాయామానికి అవసరమైన యాంత్రిక సామగ్రిని ఏర్పాటు చేయడానికి తన వంతు కృషి చేస్తానని గుంటూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. నగరంలోని స్థానిక కొరిటేపాడు బ్యాంకు బండ్ వాకర్స్, గుజ్జన గుండ్ల వాకర్స్ గ్రౌండ్‌లను పెమ్మసాని ఆదివారం పరిశీలించారు. వ్యాయామంలో భాగంగా ఆయన గ్రౌండ్‌కు వెళ్లి అక్కడి వాకర్లతో మాట్లాడుతూ మార్నింగ్ వాక్ చేశారు. ఈ సందర్భంగా పలువురు వాకర్లు పెమ్మసానితో మాట్లాడుతూ గతంలో గ్రీన్ ఆంధ్ర తరఫున రూ.3.5 కోట్ల నిధులు మంజూరయ్యాయని, ఆయా నిధులతో నగరంలోని వాకర్స్ గ్రౌండ్లలో స్ట్రీట్ లైట్లు గ్రౌండ్ లెవెల్ వాటర్ సౌకర్యం తదితరాలను ఏర్పాటు చేయడానికి అప్పట్లో అధికారులు ప్రయత్నించారు కానీ చేయలేదని వివరించారు. పశ్చిమ అభ్యర్థి పిడుగురాళ్ల మాధవి మాట్లాడుతూ నగరంలోని ప్రతి వాకింగ్ ట్రాక్‌లో స్ట్రీట్ లైట్లు, మంచినీటి సౌకర్యాలు అందుబాటులోకి తెచ్చేలా కృషి చేస్తామని చెప్పారు.

బీసీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ : కన్నా

విశాలాంధ్ర-సత్తెనపల్లి: స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్‌ను వైసీపీ ప్రభుత్వం 34 శాతం నుండి 24 శాతానికి తగ్గించిందనీ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 34 శాతం రిజర్వేషన్లు పునరుద్ధరిస్తామని మాజీ మంత్రి, ఉమ్మడి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. ఆదివారం రఘురాం నగర్ ప్రజావేదికలో జయహో బీసీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ బీసీ సబ్ ప్లాన్ ద్వారా ఐదేళ్లలో రూ. లక్షన్నర కోట్లు ఖర్చుచేస్తామన్నారు. బీసీ భవన్స్, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణ ఏడాదిలో పూర్తి చేస్తామన్నారు. నియోజకవర్గ పట్టణ మండల నాయకులు, బీసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మతోన్మాద బీజేపీ కూటమిని ఓడించాలి

- సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు పిలుపు

విశాలాంధ్ర-మంగళగిరి : మతోన్మాద బీజేపీ రాజకీయ చదరంగంలో వైసీపీ, టీడీపీ, జనసేనలు పావులేనని వాటికి తగిన గుణపాఠం చెప్పాలని, ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. సీపీఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ కోడూరు సాంబశివరావు సంస్మరణ సభ ఆదివారం మంగళగిరిలోని మైలార్ నగర్‌లో నిర్వహించారు. ముందుగా సాంబశివరావు చిత్రపటానికి సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్, నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరపతయ్యలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సంస్మరణ సభకు దొడ్డి ఈశ్వరరావు సభాధ్యక్షులను ఆహ్వానించారు. సంస్కరణ సభకు ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ అధ్యక్షత వహించారు. సభలో ముప్పాళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ క్రమశిక్షణ కలిగిన కమ్యూనిస్టు కార్యకర్తగా తన తుది శ్వాస విడిచే వరకు సీపీఐ నాయకునిగా, 3, 7 శాఖల ఉమ్మడి కార్యదర్శిగా నియోజకవర్గ కౌన్సిల్ మెంబర్‌గా కొనసాగిన కోడూరు సాంబశివరావు చిరస్మరణీయుడని అన్నారు. పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశాడని ఆయన సేవలను కొనియాడారు. సీపీఐ ఆధ్వర్యంలో పట్టణంలో ఇళ్ల పట్టాల కోసం, వృద్ధాప్య పెన్షన్ కోసం, మంచినీళ్ల కోసం, కరెంటు కోసం జరిగిన అనేక పోరాటాల్లో ఆయన పాల్గొన్నారన్నారు. కమ్యూనిస్టు పార్టీ సైనికుడిగా ఎర్ర చొక్కా ధరించి ఎర్రజెండా పట్టుకొని ముందు వరసలో నిలబడి అన్ని వర్గాల ప్రజలతో కలిసిమెలిసి జీవించేవాడని, సీపీఐ అభివృద్ధి కోసం కడవరకు కష్టజీవిగా కొనసాగారని అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఎన్నికల బాండ్ల రూపంలో కోట్లాది రూపాయల అవినీతికి పాల్పడిందని, ఈ విషయాలు ప్రజలకు తెలియకుండా ఉండే దానికోసం ప్రతిపక్ష నాయకులను ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా నిరంకుశత్వంతో అరెస్టు చేస్తుందని విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత జాతీయ వనరులన్నింటిని కార్పొరేట్ సంస్థలకు కారు చౌకగా అమ్మివేస్తూరని తెలిపారు. ఆంధ్ర రాష్ట్రానికి విభజన హామీ చట్టాలు ప్రకారం రావలసిన నిధులను ఒక పైసా కూడా ఇవ్వలేదని, అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టు, రాజధాని నిర్మాణం, కడప స్టీల్ ఫ్యాక్టరీ, దుగ్గరాజుపట్నం పోర్టు, కేంద్ర విద్యా సంస్థలు ఇవేవీ కూడా అమలు చేయకుండా అన్యాయం చేసిందన్నారు. నరేంద్ర మోదీ రాజధాని శంకుస్థాపనకు వచ్చి చెంబుడు నీళ్లు, పిడికెడు మట్టి ఇచ్చి ఆంధ్రప్రజల ఆత్మగౌరాన్ని దెబ్బతీశారని తెలిపారు. ఈ పది సంవత్సరాల కాలంలో ధరలు విపరీతంగా పెరిగాయని, పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెంచారని తెలిపారు. ప్రజా అనుకూలమైన చట్టాలను మార్పులు చేసి కార్పొరేట్లకు అనుకూలమైన చట్టాలను చేశారని విమర్శించారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తానని హామీ ఇచ్చి ఆచరణలో అమలు చేయకుండా తుంగలోతొక్కారని అన్నారు. ఢిల్లీ మహానగరంలో సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతులు ఆందోళన చేస్తుంటే ఆ ఆందోళనను నిరంకుశంగా అణచివేయడం కోసం ప్రయత్నం చేసిందని మండిపడ్డారు. ఈడీ, సీబీఐ, ఇన్‌కమ్ టాక్స్ సంస్థలను దుర్వినియోగపరుస్తూ ప్రతిపక్షాలపై దాడులకు ఉపయోగిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. దేశ ఐక్యతకు భంగం కలిగే విధంగా మతఘర్షణలు సృష్టించి ముస్లింలు, క్రిస్టియన్స్, దళితులపై దాడులు చేస్తున్నారని అన్నారు. ఈ పరిస్థితుల్లో బీజేపీని ఓడించి రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ కూటమిగా ఉన్న తెలుగుదేశం, జనసేన పార్టీలను, నిరంకుశ ప్రజా వ్యతిరేక విధానాల అమలు చేస్తున్న వైసీపీలను ఓడించి ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని ముప్పాళ్ల కోరారు. సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్ మాట్లాడుతూ ఉత్తమ కమ్యూనిస్టుగా కామ్రేడ్ కోడూరు సాంబశివరావు చేసిన కృషి మరిచిపోలేనిదని కొనియాడారు. మంగళగిరి ద్వారకా నగర్‌లో ఏడుసార్లు ఎర్రజెండా రెపరెపలాడటానికి ముఖ్య భూమిక పోషించిన కృషివలుడు కామ్రేడ్ కోడూరు సాంబశివరావు అని కొనియాడారు. మంగళగిరి నియోజకవర్గంలో సీపీఐ అనేక పోరాటాలు నిర్వహించిందని రైతు సమస్యలపైన, ఇళ్ళ పట్టాల సమస్యల పైన, చేనేత కార్మికుల సమస్యల పైన, వ్యవసాయ కూలీలు, కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తూ ప్రజల మధ్యలో ఉందని తెలిపారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియా కూటమి బలపరిచిన వామపక్ష పార్టీల అభ్యర్థులను అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని జంగాల కోరారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరపతయ్య, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, సీపీఐ పట్టణ అధ్యక్షులు పత్తేవరపు వెంకట శివప్రసాద్, సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నందం బ్రహ్మేశ్వరరావులు మాట్లాడుతూ 4, 10వ వార్డులలో సొంత ఇల్లు లేని 90 మంది నిరుపేదలకు మంగళగిరిలో ఏర్పాటైన టిడ్కో గృహాలలో ఇల్లు ఇప్పించే విషయంలో కామ్రేడ్ కోడూరు సాంబశివరావు ప్రధాన పాత్ర పోషించారని అన్నారు. తొలుత ప్రజానాట్యమండలి నాయకులు ఆరేటి రామారావు, కంచర్ల కాశయ్య, అల్లక తాతారావులు కోడూరి సాంబశివరావుపై పలు గేయాలు ఆలపించారు. సీపీఐకి ఐదు దశాబ్దాల పాటు సేవలందించి ప్రజా సేవకునిగా కీర్తి గడించిన కామ్రేడ్ కోడూరు సాంబశివరావుపై రచించిన పుస్తకాన్ని ముప్పాళ్ల నాగేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సంస్మరణ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, పి.సత్యనారాయణ, బి.వీరాంజనేయులు, బాపనపల్లి శ్రీనివాసరావు, బాపనపల్లి కోటేశ్వరరావు, బాపనపల్లి శంకర్రావు, బాపనపల్లి అంజిబాబు, గుంటక సాంబిరెడ్డి, జవ్వాది సాంబశివరావు, దేవర వెంకటేశ్వరరావు, తుడిమెళ్ళ వెంకటయ్య, ఉడత శ్రీనివాసరావు, ఉయ్యాల సత్యనారాయణ ముక్కంటి, బాషా, ఎస్‌కే మదీనా, బి.శ్రీనివాసరావు, నారాయణ, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు, సీపీఎం నాయకులు జేవీ రాఘవులు, ఎస్ఎస్ చేంగయ్యా, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు పిల్లలమర్రి బాలకృష్ణ, జొన్న శివశంకర్, బాలాజీ, సీపీఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మైనింగ్ దోపిడీపైనే తొలి విచారణ : నారా లోకేష్

విశాలాంధ్ర-తాడేపల్లి: రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటయ్యాక గత అయిదేళ్లుగా జె-గ్యాంగ్ యథేచ్ఛగా సాగించిన మైనింగ్ దోపిడీపైనే మొట్టమొదటగా విచారణ జరుపుతామని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లి రూరల్ కుంచనపల్లి అన్నపూర్ణ రెసిడెన్సీ వాసులతో యువనేత ఆదివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... రాష్ట్రంలో అయిదేళ్ల జగన్ పాలనలో జ్యుడీషియరీ తప్ప అన్ని పాలనా వ్యవస్థలను ధ్వంసం చేశారు. ముఖ్యంగా మైనింగ్ శాఖలో లేనివి ఉన్నట్లుగా చూపి భారీఎత్తున అక్రమాలకు పాల్పడ్డారు. ఎన్‌జిటి ఆదేశాలను సైతం బేఖాతరు చేసి సహజవనరులను విచ్చలవిడిగా దోచుకున్నారు. వీటన్నింటిపై పూర్తిస్థాయి విచారణ జరిపించి అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకుంటాం. సరళతరమైన ఇసుక విధానాన్ని తీసుకొచ్చి నిర్మాణరంగానికి గత వైభవం తెస్తామని అన్నారు. చంద్రబాబు ముందుచూపుతో రెండున్నర దశాబ్దాల క్రితం సైబర్ టవర్స్ నిర్మాణంతో ఐటిని అభివృద్ధి చేయడం వల్ల ఈరోజు హైదరాబాద్‌లో పది లక్షలమంది బిడ్డలకు ఉద్యోగావకాశాలు లభించాయి. అదేవిధంగా విశాఖలో ఐటిని అభివృద్ధి చేయాలని లక్షకోట్ల విలువైన అదానీ డాటా సెంటర్‌ను రప్పించి, గత ప్రభుత్వంలో భూమిని కూడా కేటాయించాం. ఈరోజు ఆ సంస్థ ఎటువెళ్లిందో తెలియదు. మా మొట్టమొదటి ఎజెండా యువతకు ఉద్యోగాల కల్పన. ఇప్పుడున్న పరిస్థితుల్లో కష్టతరమైనా ఆ లక్ష్యాన్ని సాధిస్తాం. ఈ కార్యక్రమంలో టీడీపీ తాడేపల్లి మండల రూరల్ అధ్యక్షులు అమరా సుబ్బారావు, మహిళ అధ్యక్షురాలు బొర్రా కృష్ణ వందన తదితరులు పాల్గొన్నారు.

ఏసుక్రీస్తు జీవితం మానవ జీవితానికి మార్గదర్శకం

- గుంటూరు తూర్పు వైసీపీ అభ్యర్థి నూరి ఫాతిమా

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం: ఏసుక్రీస్తు జీవితం మానవ జీవితానికి ఓ మార్గదర్శకమని గుంటూరు తూర్పు నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి షేక్ నూరి ఫాతిమా అన్నారు. ఈస్టర్ పండుగ సందర్భంగా తూర్పు నియోజకవర్గం లోని పలు చర్చిల్లో నోరి ఫాతిమా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా, నూరి ఫాతిమా మాట్లాడుతూ సమాజంలో మానవాళి పట్ల ప్రేమ... నిస్సహాయుల పట్ల కరుణ... శత్రువుల పట్ల ప్రేమ కలిగి ఉండాలని ఏసుక్రీస్తు మానవాళికి సూచించిన సందేశమని పేర్కొన్నారు. తొలుత ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా నూరి ఫాతిమా ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు నాగేశ్వరరావు, అగ్గిపెట్టి రాజు ధూపాటి వంశీ, మల్లవరపు రమ్య, ఎర్రబాబు, రవిరాజ్, ఇర్రి సాయి, అనిల్, మురికిపూడి రమేష్, సాగర్, రాణా, పెదబాబు తదితరులు పాల్గొన్నారు.

పొన్నూరులో పోలీసులు కవాతు

విశాలాంధ్ర-పొన్నూరు: పొన్నూరు పట్టణం అర్బన్ సీఐ పీ భాస్కర్ నేతృత్వంలో ఆదివారం కేంద్ర ప్రత్యేక బలగాలు కవాతు నిర్వ హించాయి. జిబిసి రోడ్డు, గాంధీ బొమ్మ సెంటర్, కసుకర్రు రోడ్డు, నిడుబ్రోలు ప్రధాన రహదారుల్లో కవాతు నిర్వహించి ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికల్లో పాల్గొని నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని అవగాహన కల్పించినట్లు అర్బన్ సీఐ భాస్కర్ వెల్లడించారు. అర్బన్ ఎస్ఐ ఎం రాజకుమార్ పాల్గొన్నారు.

సీఎంగా మరోసారి అధికారం దక్కాలని ప్రార్థన

విశాలాంధ్ర-గుంటూర వైద్యం: ఈస్టర్ పండుగ సందర్భంగా ఏసీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్, వైఎస్ఆర్సిపి క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి పోలే ముత్యం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డికి మరోసారి అధికారం దక్కాలని ప్రార్థనలు జరిపారు. పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, పొన్నూరు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి అంబటి మురళీకృష్ణ, ప్రత్తిపాడు వైసిపి పరిశీలకుడు మాదిరెడ్డి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ నందపాటి శేషగిరిరావు లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు భగవాన్ తదితరులను ఆశీర్వదిస్తూ ఫాదర్ విక్టర్ ప్రేమ్ సాగర్ ప్రార్థనలు చేశారు. పలువురు విద్యావేత్తలు డాక్టర్లు, సంఘ సేవకులు, ప్రజా సంఘాల వారు పాల్గొన్నారు.

విశ్వసనీయతకు పట్టం కట్టండి : ఆర్కే

విశాలాంధ్ర-తాడేపల్లి: తాడేపల్లిలోని అపర్ణ అపార్టుమెంట్ నివాస ప్రజలతో జరిగిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యే ఆర్కే వైఎస్ఆర్సీపీ నియోజకవర్గ శాసనసభ అభ్యర్థిని మురుగుడు లావణ్య, మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల ఆదివారం ఉదయం పాల్గొన్నారు. మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి తాడేపల్లి అపర్ణ అమరావతి వన్ బహుళ అంతస్తు సముదాయంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే ఆర్కే అపార్టుమెంట్ వాసులతో సుదీర్ఘంగా ముచ్చటించారు. అభివృద్ధి పనులను గురించి ఆయన వారికి వివరించారు. ఒక నాయకుడు మాట ఇస్తే ఆ మాటకు కట్టుబడి పని చేసే విధానాన్ని ప్రజలందరూ పరిశీలించాలని ఆయన కోరారు. నియోజవర్గంలో జరిగిన పలు ప్రైవేట్ అపార్టుమెంట్ల నిర్మాణాలు విషయంలో తాను ఎటువంటి జోక్యం చేసుకోలేదని తెలిపారు. తిరిగి ప్రజలందరి ఆశీర్వాదంతో మరొకసారి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మిగిలిపోయిన పనులను కూడా త్వరితగతిన పూర్తి చేసేలా కృషి చేస్తారని వారికి హామీ ఇచ్చారు. విజ్ఞతతో ఆలోచించి ఎన్నుకోవాలని ఆయన వారికి విన్నవించారు. వైసీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు బుర్ర ముక్కు వేణుగోపాల స్వామి రెడ్డి, మున్నంగి వివేకానంద రెడ్డి, ప్రతాప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చరిత్ర సృష్టించేలా శోభాయాత్ర: మంత్రి విడదల రజిని

విశాలాంధ్ర-గుంటూరు : ఏప్రిల్ 17వ తేదీన నిర్వహించనున్న శోభాయాత్రకు భారీగా తరలివచ్చి సరికొత్త చరిత్రను సృష్టిద్దామని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. బృందావన్‌గార్డెన్స్ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం శోభాయాత్ర గోడపత్రికలను ఆవిష్కరించారు. కార్యక్ర మానికి మంత్రి విడదల రజిని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీరామనవమి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేలా ప్రణాళిక రూపొందిస్తున్నారంటూ శ్రీరామ ఉత్సవ సమితికి అభినందనలు తెలిపారు. దాదాపు 50 వేలకుపైగా హిందువులు పాల్గొనేలా శోభాయాత్రను నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తుండటం ప్రశంసనీయమ న్నారు. ఈ కార్యక్రమానికి హిందువులంతా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. శ్రీరాముడు మానవుడిగా పుట్టాడని, మానవుడిగా పెరిగాడని, మాన వుడిగానే తన అవతారాన్ని పరిసమాప్తి చేశారని వివరించారు. సత్యము అనే ఆయుధంతో శ్రీరాముడు లోకాలను జయించాడని తెలిపారు. ఎమ్మెల్యే మద్దాళి గిరి, శ్రీరామ ఉత్సవ సమితి నాయకులు పాల్గొన్నారు.

సెయింట్ పాల్స్ చర్చిలో నారా లోకేష్ ప్రార్ధనలు

విశాలాంధ్ర-మంగళగిరి: ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళగిరి సెయింట్ పాల్స్ లూథరన్ చర్చిని టీడీపీ యువనేత నారా లోకేష్ ఆదివారం సందర్శించారు. క్రైస్తవ సోదరులతో కలిసి ప్రార్థనల్లో పాల్గొన్నారు. యువనేతను క్రైస్తవ మతపెద్దలు సాదరంగా ఆహ్వానించి ఆశీస్సులు అందించారు. ఈస్టర్ సందర్భంగా క్రైస్తవ సోదరులకు లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు. మానవాళి సుఖశాంతులతో జీవించడానికి క్రీస్తుబోధనలు దోహదపడతాయని, శత్రువులపైన కూడా ఏసుక్రీస్తు చూపిన దయ, క్షమాగుణాలు నేటి సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయని చెప్పారు.

మంగళగిరి అభివృద్ధే ధ్యేయంగా లోకేష్ ముందడుగు :దానబోయిన

విశాలాంధ్ర-తాడేపల్లి: మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆ దిశగా అడుగులు వేస్తున్నారని టిడిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి దానబోయిన సుందర్రావు యాదవ్ అన్నారు. ఆదివారం టిడిపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సుందర రావు యాదవ్ మాట్లాడుతూ మంగళగిరిలో నారా లోకేష్ గెలుపు ఖాయమని అన్నారు. ప్రతిపక్షంలో ఉండి 29 సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన వ్యక్తి నారా లోకేష్ అని కొనియాడారు. పది సంవత్సరాలలో రైతులను ఎందుకు ఆదుకోలేదని, పేదలకు ఇళ్ల పట్టాలు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. నారా లోకేష్ వస్తేనే మంగళగిరిలో ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కెళి వెంకటేశ్వరరావు, తాడేపల్లి పట్టణ మహిళ అధ్యక్షురాలు అన్నెం కుసుమ, దర్శి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఈస్టర్ వేడుకలు

విశాలాంధ్ర-తాడికొండ : పాపుల కోసం ఏసుక్రీస్తు సిలువలో మరణించి పునరుద్దానుడైన సందర్భంగా క్రైస్తవులు ఈస్టర్ పండుగను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఉదయాన్నే సమాధుల వద్ద కొవ్వొత్తులు వెలిగించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వేకువజామున బాప్టిస్ట్, లూథరన్, హెూసన్నా మందిర్ మొదలైన చర్చిల్లో ప్రార్థనలు జరిగాయి.

వీరాంజనేయులుపై చంద్రబాబు వ్యాఖ్యలు తగదు

- జిల్లా ట్రేడ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి గద్దె రూబెన్

విశాలాంధ్ర-తాడికొండ : అనంతపురం జిల్లా సింగనమలు వైసీపీ అభ్యర్థి వీరాంజనేయులుపై చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు తగదని జిల్లా ట్రేడ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి గద్దె రూబెన్ ఆదివారం ఖండించారు. ఒక పేద దళిత కుటుంబానికి చెందిన విద్యావంతునికి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సీటు ఇచ్చారని దళితుల ఎదుగుదలను ఓర్వలేని నారా చంద్రబాబు నాయుడు వీరాంజనేయులు కించపరిచి మాట్లాడటం తగదని హెచ్చరించారు. బూర్జువా మనస్తత్వం చంద్రబాబుకు పోలేదని మండిపడ్డారు. మతిభ్రమించి మాట్లాడటం చంద్రబాబుకు నిత్యకృతంగా మారిందని అన్నారు.

జగన్ ప్రభుత్వాన్ని గద్దెదించడమే లక్ష్యం:డేగల

విశాలాంధ్ర-గుంటూరు : రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్న జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఆవిర్భవించిందని తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ పేర్కొన్నారు. ఈసీ సంక్షేమ పథకాలు ఆపమని చెప్పిందా అని ప్రశ్నించారు. సంక్షేమ పథకాలు వలంటీర్ల ద్వారా పంపిణీ చేయొద్దు అనే కదా చెప్పిందని తెలిపారు. ప్రభుత్వ ఖజానాలో చిల్లి గవ్వ లేదని, పెన్షన్లు ఇవ్వలేకనే జగన్ కొత్త నాటకానికి తెరతీసారని విమర్శించారు. ఈసీ మీద వంకతో ఈ నెల పెన్షన్లు ఇవ్వకుండా ఎగ్గొట్టి ముసలోళ్ళ నోట్లో మట్టి కొట్టాలన్నదే జగన్ రెడ్డి కుట్ర అని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో కూటమి విజయానికి ప్రతిఒక్క నాయకుడు, కార్యకర్త తమవంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. అందరు మేరకు క్షేత్రస్థాయిలో పనిచేసేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ సంక్షేమం, మరింత అభివృద్ధి దిశగా వైసీపీ సర్కార్‌ను గద్దె దించడమే లక్ష్యంగా కూటమి శ్రేణులు పనిచేయాలని పిలుపునిచ్చారు.

డాక్టర్ తేజోవతి కన్నుమూత

విశాలాంధ్ర-గుంటూరు : సమాచార శాఖ రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్ కీర్తిశేషులు ఎ.విఠల్ రావు సతీమణి సుప్రసిద్ధ రచయిత్రి డాక్టర్ అధరాపురపు తేజోవతి(88) ఆదివారం ఉదయం గుంటూరులో తుదిశ్వాస విడిచారు. ఆమె అనేక నవలలు, కథలు రాశారు. పూర్వ సంధ్య ప్రవర్తతే, మృత్యోర్మ అమృతంగ మయ, విద్యార్థి లాంటి 15కు పైగా నవలలు, 250 దాక కథలు, 100కు పైగా రేడియో కథానికలు రాశారు, బొమ్మిడాల జాతీయ సాహిత్య పురస్కారం లభించింది. ఆ పురస్కారం కింద లభించిన రూ.3 లక్షలు తాను చదివిన శ్రీ శారదనికేతనం విద్యాలయం అభివృద్ధికి విరాళంగా అందజేశారు. నాగార్జున విశ్వవిద్యాలయం వారి సాహితీ పురస్కారం లభించింది. వృద్ధుల ఆశ్రమంకు, పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం ఇప్పటికీ ప్రతి నెల అందిస్తున్నారు. అంత్యక్రియలు సోమవారం స్వగృహంలో ప్రారంభం అవుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

క్షతగాత్రునికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-సత్తెనపల్లి: రోడ్ ప్రమాదంలో తీవ్రగాయాలు అయి చికిత్స పొందుతున్న పట్టణానికి చెందిన పేర్ల అనిల్ కుమార్ కి ఆర్యవైశ్య సంఘాలు ఆర్థిక సహకారం అందించారు. బైక్ యాక్సిడెంట్ అవ్వటం వల్ల ఆపరేషన్ నిమిత్తం హాస్పిటల్లో ఉన్న అనిల్ కి సహకారం అందించాల్సిందిగా ఆర్యవైశ్య యువజన సంఘం గౌరవ అధ్యక్షుడు కొత్త రామకృష్ణ కోరారు. దీనికి స్పందించిన ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు చిల్లంచర్ల కళ్యాణ్ రూ.20 వేలు అనిల్ కుమార్‌కి అందించడం జరిగింది. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మద్ది వెంకటేశ్వర్లు, వాసవి సేవాదళ్ అధ్యక్షులు హరికుమార్, ఆర్యవైశ్య యువజన సంఘం సెక్రటరీ పొత్తూరి హరీష్, ట్రెజరర్ లగువరపు రమేష్,మురళి, వాసు, సంపత్, మౌర్య, రాజ, నారాయణ, వాసు, బచ్చు మురళి పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిపుష్టికి 'ఓటే' దివ్య ఔషదం

విశాలాంధ్ర-గుంటూరు : ప్రజాస్వామ్య మనుగడకు ఓటర్ల ఓటు హక్కు వినియోగించుకోవటమే దివ్య ఔషధమని లెట్స్ వోట్ స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ కె.మాలకొండయ్య పేర్కొన్నారు. ఆదివారం స్థానిక బృందావన్ గార్డెన్స్ ఎన్టీఆర్ స్టేడియం వద్ద లెట్స్ వోట్ సంస్థ సభ్యులు ఓటు వినియోగ ప్రాధాన్యతను తెలియజేస్తూ 'టీ షర్టు' ధరించి 'ప్లే కార్డ్స్' చేత పట్టి వాకర్స్‌ను పాదచారులను కలసి ఓటు హక్కు ప్రాధాన్యత పత్రాలను పంచుతూ చైతన్యపరిచారు. ఓటు హక్కు ప్రాధాన్యతపై ప్రతిజ్ఞ చేయించారు. ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ సభ్యులు లెట్స్ వోట్ సంస్థ చేస్తున్న సామాజిక చైతన్యానికి హర్షం వ్యక్తం చేస్తూ రూ.5 వేలు ఇచ్చి తమ ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ మాలకొండయ్య, సామాజిక కార్యకర్త డాక్టర్ కె.శ్రీవిద్య ప్రసంగించారు. లెట్స్ వోట్ సంస్థ గుంటూరు చాప్టర్ కన్వీనర్ బాలాజీ శ్రీనివాస్, కందిమళ్ల వెంకట్రావు, మహమ్మద్ రఫీ, నగేష్ కన్నా, వీర రాఘవయ్య, వీవీకే సురేష్, మొవ్వ చంద్రమౌళి, రాజేశ్వరరావు, కేవీ భాస్కర్, సతీష్, బుల్లికుమార్, రామకృష్ణలు పాల్గొన్నారు.

పెమ్మసాని ఆధ్వర్యంలో చేరికలు

విశాలాంధ్ర-గుంటూరు : తూర్పు నియోజకవర్గంలోని షాప్ ఎంప్లాయిస్ కాలనీలో నివసించే దాసరి శ్రీనివాసరావు, ఆయన అనుచరులు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గుంటూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి చంద్రశేఖర్, తూర్పు నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి మొహమ్మద్ నసీర్ ఆధ్వర్యంలో ఈ చేరికలు ఆదివారం జరిగాయి. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ పార్టీలోకి కొత్తగా వచ్చినప్పుడు కొన్ని చిన్న చిన్న సమస్యలు సాధారణమని, వాటన్నిటిని తట్టుకొని అధిగమించి ముందుకు కొనసాగినంత కాలం, తాను అండగా ఉంటానని చెప్పారు. నసీర్ మాట్లాడుతూ దాసరి శ్రీనివాసరావు చేరిక మర్చిపోలేని ఘటన అన్నారు. రాజధాని ప్రాంతానికి పెమ్మసాని ఎంపీగా రావడం తమ అందరి అదృష్టమని అన్నారు. మాకినేని పెద్దరత్తయ్య మాట్లాడుతూ ప్రజలకు పట్టిన దుర్మా ర్గపు పాలన పోయి, శుభిక్ష పాలన రావాలన్నారు. మద్దిరాల మ్యానీ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

నాక్లయింటు అయిన గుంటూరుజిల్లా, పెదకాకాని(మం), కొప్పురావూరు గ్రామ కాపురస్తురాలు అయిన కొల్లై రత్నకుమారి, భర్త. గోపయ్య అనువారు గుంటూరుజిల్లా, మంగళగిరి రూరల్(మం), కాజా గ్రామ పంచాయితీ ఏరియా పాత డి.నెం.558/1 మరియు ప్రస్తుత రెవిన్యూ రికార్డుల ప్రకారం డి.నెం.558/1 లోగల య. 1-13సెంట్లు (ద.నెం.1929/1984) భూమిని మరియు అదే డి.నెంబర్‌లోగల య.0-40సెంట్లు (ద.నెం.1930/1984) భూమిని ది.21-05-1984న సరియైన క్రయ ప్రతిఫలము చెల్లించి రిజిష్టరు దస్తావేజు నెంబర్లు 1929/1984 మరియు 1930/1984 యస్.ఆర్.ఓ. మంగళగిరి వారి ద్వారా శ్రీ కేశనం సాంబ్రాజ్యం గారి వద్ద నుండి కొనుగోలుచేసి సర్వ సంపూర్ణ స్వాధీన హక్కుభుక్తముతో అనుభవించుచున్నారు. ది.30-03-2024న నాక్లయింటు సదరు పై ఉదహరించిన ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు మరియు పట్టాదారు పాసుపుస్తకాలు వగైరాలు ఒక బ్యాగులో పెట్టుకొని పెదకాకాని సెంటర్‌లో గల జిరాక్స్ షాపుకు వెళ్ళి జిరాక్స్ తీయించే క్రమంలో నాక్లయింటు కొల్లై రత్నకుమారిగారి పేరుమీద గల 1929/1984 మరియు 1930/1984 ది.21-05-1984 యస్.ఆర్.ఓ మంగళగిరి గల రెండు ఒరిజినల్ విక్రయ దస్తావేజులు పోయినవి, ఎంత వెతికినను దొరకలేదు. కావున సదరు ఒరిజినల్ దస్తావేజులు ఎవరికైనా దొరికిన యెడల నాకు గాని, నాక్లయింటుకు గాని తెచ్చి ఇవ్వవలసినదిగా కోరదమైనది.

నరాలశెట్టి శ్రీనివాసరావు, అడ్వకేట్
గుంటూరు. సెల్: 8309369942

బహిరంగ ప్రకటన

నాక్లయింట్ అయిన గుంటూరుజిల్లా పెదకాకాని (మం), అగతవరప్పాడు గ్రామ కాపురస్తులు, కోటూరు పెదసాంబిరెడ్డి గారి కుమారుడు నర్సిరెడ్డి గారి సూచనల మేరకు యావన్మందికి తెలియ జేయునది ఏమనగా, నాక్లయింటు ది.08-03-20016న దఖలు దస్తావేజు నెం. 936/2016 యస్.ఆర్.ఓ. పెదకాకాని ద్వారా గుంటూరు డి॥, పెదకాకాని సబ్.డి॥, అగతవరప్పాడు గ్రామ డి.నెం.53లో య.10-80 సెంట్లు మింజుమలె య.3-00సెంట్లు మింజుమలె యస్.యస్.ఆర్. పంతులు నగర్ అను పేరుతో గల ప్లాట్లలో ప్లాట్ నెం.27 చ.గ.751.6లలో చ.గ.195లలో ఉత్తరపు దరి చ.గ.97-6లు స్థలము అందులోని ఆర్.సి.సి. దాబా వగైరాలను పొంది సర్వ హక్కులతో అనుభవించుచున్నారు. అట్టి ఆస్తికి చెందిన పై తెలిపిన ఒరిజినల్ దఖలు దస్తావేజును తీసుకొని ది.30-03-2024న పెదకాకాని రిజిస్ట్రారు ఆఫీసుకు పనినిమిత్తంవెళ్ళుచూ పెదకాకాని బస్ స్టాండ్ సెంటర్‌లో జిరాక్స్ నిమిత్తం చూసుకొనగా సదరు పైతెలిపిన దఖలు దస్తావేజు నెం. 936/2016 కనిపించలేదు. కావున సదరు ఒరిజినల్ దఖలు దస్తావేజు నెం.936/2016గల దస్తావేజు ఎవరికైనా దొరికినయెడల నాకుగాని, నాక్లయింటుకు గాని అందజేసిన వారికి తగిన బహుమతి ఇవ్వబడును. అట్లు గాక సదరు దస్తావేజును ఉపయోగించి ఏవిధమైన అన్యాక్రాంతము చేసిన యెడల నాక్లయింటు తీసుకొను చట్టపరమైన సివిల్, క్రిమినల్ చర్యలకు బాధ్యులౌదురు.

వజ్రాల రాజశేఖర రెడ్డి, అడ్వకేట్
శివా రెడ్డిపాలెం, గుంటూరు. సెల్: 9885023867

వైసీపీలో పలువురు చేరిక

విశాలాంధ్ర-అమరావతి: అమరావతి మండలం అమరావతి గ్రామానికి చెందిన ముస్లిం టీడీపీ కార్యకర్తలు షేక్ జానీ షరీఫ్, షేక్ నజీర్ భాష, షేక్ ఇమాం షరీఫ్, షేక్ ఖాసిం, అనిల్ కుమార్, షేక్ రెహమాన్ తదితరులు వైఎస్సార్సీపీలో చేరారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు స్వయంగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాలకు అండగా ఉంటుందని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీ గెలుపు కోసం అందరూ పనిచేయాలని సూచించారు.

పలు చర్చీల్లో కన్నా ప్రార్థనలు

విశాలాంధ్ర-సత్తెనపల్లి: ఈస్టర్ పండుగను పురస్కరించుకుని సత్తెనపల్లి పట్టణంలోని పలు చర్చిలలో మాజీ మంత్రి, సత్తెనపల్లి నియోజకవర్గ కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ ప్రార్ధనలో పాల్గొన్నారు. అంబేద్కర్ నగర్‌లోని ఎఫ్‌జిఏజి చర్చిలో కన్నా మాట్లడుతూ ఏసు ప్రభువు తన పునర్జీవం ద్వారా మనలో మార్పును ఆశిస్తూ, ఆ మార్పు మన జీవితాలను సన్మార్గంలో నడిపించాలని కోరుకున్న పవిత్రమైన రోజు ఈస్టర్ పర్వదినమని అన్నారు. అందరూ క్రీస్తు మార్గంలో నడవాలని కోరారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. అనంతరం నాగార్జున నగర్ లోని షా లోమ్ చర్చి, మెయిన్ రోడ్ లోని లూథరన్ చర్చి లలో ప్రత్యేక ప్రార్దనలో పాల్గొన్నారు.

మసిలే నీటిని మర్మాంగంపై పోసి హత్యాయత్నం..

విశాలాంధ్ర - వినుకొండ: నిద్రిస్తున్న భర్త మర్మాంగంపై సలసల మసిలే నీటిని పోసి భార్య హత్యాయత్నానికి పాల్పడిన సంఘటన వినుకొండ పట్టణంలోని హనుమాన్ నగర్లో ఆదివారం తెల్లవారు జామున జరిగింది. వివరాల ప్రకారం ప్రకాశం జిల్లా ఎర్రగొండ పాలెం గ్రామానికి చెందిన నాయిని ప్రభుదాసు, అనూషాలు గత కొన్ని రోజుల నుండి హనుమాన్ నగర్ 13వ లైన్‌లో నివాసం ఉంటున్నారు. కుటుంబ కలహాలతో కొన్ని నెలలుగా వేరుగా భార్యాభర్తవేరుగా ఉన్నారని, ఇటీవల నాలుగు నెలల క్రితం పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ చేసి తన భార్య తల్లిదండ్రులు మునగాల సుబ్బారావు, అకమ్మ లు కాపురానికి పంపడం జరిగిందన్నారు. వినకొండలో నెలవారి వాయిదాల పద్ధతిలో వ్యాపారం చేసుకుంటూ హనుమాన్ నగర్ లో నివాసం ఉంటూ తన భార్యని వారం క్రితం వినకొండకు తీసుకురావడం జరిగిందన్నారు. అయితే లుంగీ కట్టుకొని నిద్రిస్తున్న తన మర్మాంగంపై సలసల మసిలే నీటిని పోసి హత్యాయత్నం చేసిందని బాధితుడు రోధిస్తూ వాపోయాడు. తన భార్య తల్లిదండ్రులు సుబ్బారావు, అక్కమ్మ వారి కుటుంబ సభ్యులు ఒక పథకం ప్రకారం తన భార్యతో ఇలా చంపేందుకు ప్రయత్నించారని ఆరోపించాడు. మర్మాంగం కాలిపోయి తీవ్ర గాయాలతో బాధితుడు వినకొండ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. బాధితుడు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. హత్యాయత్నానికి పాల్పడిన

రంజాన్ తోఫా పంపిణీ

విశాలాంధ్ర - వినుకొండ:రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ వినుకొండ వారు పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని పట్టణంలోని 25 పేద కుటుంబాల కు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. విష్ణు కొంటె నగర్ లోని అంగన్వాడీ కేంద్రానికి కూలింగ్ క్యాన్లు కూడా క్లబ్ తరఫున అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు చిరుమామిళ్ల కోటేశ్వరరావు, కార్యదర్శి గుత్తా గురునాథం, ట్రెజరర్ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ ఆలా శ్రీనివాసరావు, క్లబ్ సభ్యులు శ్రీకాంత్ రెడ్డి, బత్తుల శ్రీనివాసరావు, గంగినేని రాఘువ, ఎంఎస్ బాజీ పాల్గొన్నారు.

టీడీపీ నాయకులు నోరు అదుపులో పెట్టుకోవాలి

- ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

విశాలాంధ్ర - వినుకొండ: టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి జీవీ ఆంజ నేయులు, పార్ల మెంట్ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరా యలు, ఇటీవల టీడీపీలో చేరిన మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో హద్దులు దాటి మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు విమర్శించారు. మక్కెన, బ్రహ్మనాయుడుపై ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ పై పరుష పదజాలంతో మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా ఎస్సీ, ఎస్టీ, బీసీలను నోరు జారీ మాట్లాడటం మానుకోవాలని హెచ్చరించారు.

ఎమ్మెల్యే బొల్లా బూతుల పంచాంగం

విశాలాంధ్ర - వినుకొండ: వినుకొండలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు బూతులు పంచాంగం చదివారు ఒక ప్రజా ప్రతినిధిగా కాకుండా దారుణమైన భాష వాడారు మాట్లాడడం అయ్యాక ఆ పదాన్ని తొలగించండి అని ఆయనే చెప్పారు అసలు ఆ వీడియో చూసినవారు ప్రజాప్రతినిధి నోటి వెంట వచ్చిన బూతులు చూసి నోటి మీద వేలు వేసుకున్నారు ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు మాజీ ఎమ్మెల్యే జీవీ, మక్కెన మల్లికార్జునరావు ఉద్దేశించి పరుష పదజాలంతో బూతులతో ఎదురు దాడి చేశారు. బ్రహ్మనాయుడు పై ఎన్నికల కమిషన్ ఫిర్యాదు చేసేందుకు కూడా సిద్ధమయ్యారని తెలుస్తోంది.

బార్ ఎన్నికల్లో కన్నా ప్రమేయం లేదు

విశాలాంధ్ర-సత్తెనపల్లి: సత్తెనపల్లి బార్ అసోసియేషన్ ఎన్నికల్లో కన్నాపై అసత్య ప్రచారాలు చేయటం అంటే సూర్యుడు పై ఉమ్మి వేయాలనే ప్రయత్నమేనని టీడీపీ లీగల్ సెల్ నాయకులు అనుమోలు జయరాం అన్నారు. ఆదివారం లీగల్ సెల్ ప్రతినిదులు విలేకరులతో మాట్లాడారు. సత్తెనపల్లి బార్ అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్షులుగా నామినేషన్ వేసిన అభ్యర్థి గంగూరి అజయ్ కుమార్ మాట్లాడుతూ సత్తెనపల్లి బార్ అసోసియేషన్ సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని సీనియర్ న్యాయవాదులు అయిన పిన్నమనేని పాములయ్య , దుగ్గినేని బాపయ్య చౌదరి, పూజల వెంకట కోటయ్యలు చేసిన సూచనలు, రాజీ ప్రయత్నాల మేరకు తన తండ్రి గంగూరి వెంకట్రావు వద్ద జరిపిన రాజీ ప్రయత్నాల్లో పూర్తిగా తానే గెలిచే అవకాశం పూర్తిగా ఉన్నా కొత్త వారికి ఒక అవకాశం కల్పించమని కోరిన మీదట వారి మాటలను గౌరవిస్తూ సీనియర్ న్యాయవాదులు చెప్పిన సూచనలతో బార్ ఎన్నికల బరి నుంచి తప్పుకున్నానన్నారు. దీనిలో కన్నా లక్ష్మీనారాయణ ప్రమేయం లేదన్నారు. సమా వేశంలో లీగల్ సెల్ నాయకులు మద్దినేని వెంకట చలపతిరావు, అనుమోలు జయరాం, బి.ఎల్ చిన్నయ్య, గంగూరి అజయ్ కుమార్, సర్వేపల్లి సీతయ్య, దివ్వెల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఎన్నికల కమిషన్ నిర్ణయం దురదృష్టకరం

- మంత్రి అంబటి రాంబాబు

విశాలాంధ్ర-సత్తెనపల్లి : అత్యంత ఖరీదైన నేటి రాజకీయ పరిస్థితుల్లో సామాన్యులకు జగన్‌మోహన్ రెడ్డి టికెట్లు ఇస్తున్న చాణిక్యతను, ఎత్తుగడలను అర్థం చేసుకోలేక చంద్రబాబు నాయుడుకి బుర్ర చెడిపోయిందని రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు ఎద్దేవా చేశారు. విద్యావంతుడు, దళితుడైన వీరాంజనేయులకు జగన్‌మోహన్ రెడ్డి టికెట్ ఇవ్వడం పట్ల చంద్రబాబునాయుడు చేసిన వ్యాఖ్యలపై మంత్రి పాత్రికేయులతో మాట్లాడారు. శనివారం రాత్రి కార్యాలయంలో జరిగిన సమావేశంలో అంబటి మాట్లాడుతూ చంద్రబాబు కోటీశ్వరులకు, ఎన్నారైలకు, సంపన్నులకు టికెట్లు ఇస్తుండగా జగన్‌మోహన్ రెడ్డి అత్యంత సామాన్యులకు టికెట్‌లు ఇస్తూ సరికొత్త సాంప్రదాయాన్ని తీసుకొస్తున్న వీరుడు అని అన్నారు. బాబు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన మోసగాడిని విమర్శించారు. ఇలాంటి నిర్ణయాలను అభినందిస్తున్నామని, ప్రజలు కూడా స్వాగతించి సామాన్యుడిని గెలిపించాలన్నారు. వీరాంజనేయులు శాసనసభలలో అడుగుపెడుతున్నాడని, ఇది ఖాయమన్నారు.

ఎన్నికల కమీషన్ తీసుకున్న నిర్ణయం దురదృష్టకరం: ఎన్నికల నియమావళిని అనుసరించి రాష్ట్రంలో సంక్షేమ పథకాలకు నగదు పంపిణీకి వలంటీర్లను తప్పిస్తూ ఎన్నికల కమీషన్ తీసుకున్న నిర్ణయం దురదృష్టకరమన్నారు. ఈ నిర్ణయాన్ని పునఃపరిశీలిస్తే మంచిదన్నారు. ఈ నిర్ణయం వల్ల నష్టపోయేది వృద్ధులు, వికలాంగులేనని అన్నారు. వలంటీర్లు వ్యవస్థ లేకముందు పింఛన్ల పంపిణీకి ఎంత ఇబ్బంది పడేవారో ప్రజలు గుర్తుచేసుకోవాలన్నారు. సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థ రావటంతో ఒకటో తేదీన ఉదయాన్నే ఎలాంటి ఇబ్బందులు లేకుండా పింఛన్ల పంపిణీ జరుగుతోందన్నారు. ప్రభుత్వ అధికారులందరూ ఎన్నికల విధుల్లో ఉంటున్నారని నేరుగా ఇంటికి వెళ్ళి ఫించన్ ఇవ్వలేని పరిస్థితి రాష్ట్రంలో ఉందన్నారు. దీన్ని గమనించి ఎన్నికల కమీషన్ నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని కోరారు. ఈ సమావేశంలో పట్టణ పార్టీ అధ్యక్షులు సహారా మౌలాలి, నియోజకవర్గ నాయకులు పక్కాల సూరిబాబు, పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు అచ్యుత శివప్రసాద్ తదితరులు ఉన్నారు.

శాంతి సందేశమే జీవనమార్గం కావాలి

విశాలాంధ్ర-చిలకలూరిపేట : ఏసుక్రీస్తు నాడు బోధించిన శాంతిసందేశమే నేటికీ, ఏ నాటికైనా సమాజాన్ని నడిపించే మూల మంత్రం కావాలని మాజీ మంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ప్రజలందరూ సుఖశాంతులతో జీవించడానికి క్రీస్తు బోధనలే నిజమైన మార్గం చూపిస్తాయని, సాటివారి పట్ల ప్రేమ, క్షమాగుణం అందులో ఎంతో కీలకమన్నారు. ఈస్టర్ పండగను పురస్కరించుకొని ఆదివారం చిలకలూరిపేట పట్టణంలోని పలు చర్చిలను సందర్శించి ప్రార్థనలు చేశారు. పట్టణంలోని శాంతినిలయం, తండ్రి సన్నిధి, లూథరన్ చర్చిల్లో జరిగిన ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ దేవుడి కృప అందరి మీద ఉండాలన్నదే తాను ఎప్పుడూ కోరుకుంటూ ఉంటానన్నారు.మానవాళి సంక్షేమం కోసం క్రీస్తు పునరుత్థాన పొందిన పవిత్రమైన ఈ ఈస్టర్ పండుగ అందరి కుటుంబాలలోను ఆ ప్రభువు ఆశీస్సులు లభించాలని వైసీపీ చిలకలూరిపేట ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివ నాగ మనోహర్ నాయుడు చెప్పారు. పట్టణంలోని పురుషోత్తమ పట్నం మార్గంలో ఉన్న తండ్రి సన్నిధి ప్రార్థనాలయాన్ని ఆదివారం ఆయన సందర్శించారు. ఈస్టర్ పండుగను పురస్కరించుకొని పాస్టర్ షాలేము రాజుతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్వ మానవాళి కోసమే ఏసుక్రీస్తు ఈ లోకానికి వచ్చారని, మానవాళి పాపపరిహారం కోసం సిలువలో తన రక్తాన్ని చిందించి ప్రాణత్యాగం చేశారని చెప్పారు.

ఆశీర్వదించండి...అండగా ఉంటా

- ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు

విశాలాంధ్ర-దుర్గి: ఈ ఎన్నికలు మన పల్నాడు ప్రాంత అభివృద్ధికి సంబధించినవి అని, ప్రతీ ఒక్క నాయకుడు, కార్యకర్త కలసి కట్టుగా పని చేస్తేనే.. మాచర్ల గడ్డ మీద తెలుగుదేశం పార్టీ జెండా ఎగరేసే సమయమొస్తుందని ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు పేర్కొన్నారు. గత కొన్ని ఎన్నేళ్లుగా మాచర్లలో టిడిపి జెండా ఎగంలేదని, ఇప్పుడు మంచి సమయం వచ్చిందని, ప్రతిష్టాత్మకంగా భావించి ఎన్నిక నిర్వహించుకోవాలని అన్నారు. ఆదివారం దుర్గిలోని సత్య సాయి కళ్యాణ మండపంలో జరిగిన మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత ఐదేళ్లలో నేను ఏ పార్టీలో ఉన్నప్పటికీ ప్రజల సంక్షేమానికి, పల్నాడు అభివృద్ధికే నా ఎంపీ పదవిని, నా సమయాన్ని కేటాయించానన్నారు. మరో మారు పల్నాడు ప్రజలు ఆశీర్వదిస్తే అనుక్షణం అండగా ఉంటానని తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామ నాయకులను విడివిడిగా కలిశారు. నాయకులని ఏకతాటి మీదకు తెచ్చేలా, సమిష్టిగా పనిచేసేలా శ్రీ కృష్ణ దేవరాయలు వారితో చర్చించారు. ప్రతి గ్రామంలో అధికంగా నీటి సమస్య ఉందని నాయకులు ఆయన దృష్టికి తీసుకురాగా, దీనికి వాటర్ ట్యాంక్ లను ఏర్పాటు చేస్తానని తెలిపారు. అధికారంలోకి రాగానే ఎంపీ నిధులతో నీటి సమస్య పరిష్కారానికి వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా వరికె పుడిశెల ప్రాజెక్టు పూర్తి చేసి తీరుతామని, గోదావరి జలాలతో సాగర్ కుడి కాలవకు నీటి తెచ్చుకునే ప్రాజెక్టును ముందుకు తీసుకు వెళ్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చిరుమామిళ్ళ మధుబాబు, మాచర్ల మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ యాగంటి మల్లిఖార్జునరావు, నక్షత్రపు ప్రసాద్, డి.జానికీరామయ్య, పగడాల చెన్నా, శెట్టిపల్లి నరసింహారావు, జక్కా కొండలు, మేకల రామారావు, రామయ్య, యేచూరి రవి, లింగా రమేష్, మాగులూరి నారయ్య, మేకల దాసు, నాగేశ్వరరావు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రీస్తు ఆదర్శాలకు విరుద్ధంగా రాష్ట్రంలో పరిస్థితులు

విశాలాంధ్ర - వినుకొండ:శాంతి, సహనం, వినయంతో సాటివారి మేలు కోరమన్న ఏసుక్రీస్తు ఆదేశాలకు పూర్తి భిన్నంగా రాష్ట్రంలో పరిస్థితులు ఉన్నాయన్నారు తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు. ప్రజల రక్షణ కోసం నిస్వార్థంగా త్యాగానికైనా సిద్ధపడాలని ప్రభువు సూచిస్తే, స్వార్థం తప్ప ప్రజల బాగోగులు పట్టని పాలకుడి చేతుల్లో రాష్ట్రం నలిగి పోతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఈస్టర్ పర్వదినం సందర్భంగా వినుకొండలోని ఇమ్మాన్యుయేల్ తెలుగు బాప్టిస్ట్ చర్చిలో జీవీ ఆంజనేయులు దంపతులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం మాట్లాడిన మక్కెన మల్లికార్జునరావు శాంతి, సహనం, క్షమాగుణం, కష్టాల్లో ఉన్నవారి పట్ల కనికరం పాలకుడికి ఉండాల్సిన కనీస అర్హతలు అన్నారు. దురదృష్టవశాత్తు ముఖ్యమంత్రి జగన్‌లో, వైకాపా ప్రజాప్రతినిధుల్లో అదే లోపించింద ని వాపోయారు. అందుకే సాధ్యమైనంత త్వరగా ఈ రాక్షస మూక నుంచి ప్రజలకు విముక్తి, రాబోయే ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల్ని గెలిపించాలని ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

బీసీలను విస్మరించిన వైసీపీ ప్రభుత్వం

- జూలకంటి బ్రహ్మారెడ్డి

విశాలాంధ్ర-రెంటచింతల: మరింత బాధ్యతగా పనిచేస్తే ఈసారి అధికారంలోకి వస్తామని కార్యకర్తలు శ్రేణులు ఆ మేరకు క్షేత్రస్థాయిలో సమిష్టిగా శ్రమించాలని టీడీపీ మాచర్ల నియోజకవర్గం అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన రెంటచింతలలో పర్యటించి టీడీపీ బలోపేతంపై స్థానిక నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా 50 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. వారికి ఆయన పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగన్ వింత పాలన పట్ల ప్రజలు అసంతృప్తితో ఉన్నారని, వైసీపీ నుంచి అధిక సంఖ్యలో టీడీపీలో చేరుతున్నారన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రాభివృద్ధి వెనక్కి వెళ్లిందని, మళ్లీ పరుగులు తీయాలంటే చంద్రబాబు సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. బీసీ ఉప ప్రణాళిక అమలులో భాగంగా ఏడాదికి రూ.30 వేల కోట్ల చొప్పున ఐదేళ్లలోరూ.1.50 లక్షల కోట్లు టీడీపీ ప్రభుత్వం ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో వైసీపీకి పరాజయం తప్పదని, కూటమి కచ్చితంగా అధికారంలోకి వస్తుందన్నారు. ప్రచారంలో ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు చపారపు అబ్బిరెడ్డి, సీనియర్ నేత దండే శివయ్య, మాజీ ఎంపీపీ గొంటు సుమంత్ రెడ్డి, టౌన్ అధ్యక్షుడు మూలి రాజారెడ్డి, చేర్రెడ్డి కృష్ణారెడ్డి, మామిడి రవి, మర్రి రాజ్ కుమార్, మారాసు శ్రీను, నారాయణపురం శ్రీనివాసరావు, సిద్దయ్య, మల్లయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

వాలంటరీ వ్యవస్థను అస్తవ్యస్థం చేసేందుకు చంద్రబాబు కుట్ర : కాసు మహేష్‌రెడ్డి

విశాలాంధ్ర-పిడుగురాళ్ల: పాలన సౌలభ్యం కోసం దేశంలో మొట్టమొదటిసారి ఆంధ్ర రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థను, వాలంటరీ వ్యవస్థను తీసుకువచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డిది అని గురజాల శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయం జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు తన బంధు వైన నిమ్మగడ్డ రమేష్ ద్వారా కోర్టులకు వెళ్లి వాలంటీర్ వ్యవస్థను అస్తవ్యస్తం చేస్తున్నారని, బిజెపి పెద్దల కాళ్ళపై పడి ఎలక్షన్ కమిషన్‌ను ప్రభావితం చేస్తున్నాడని ఆరోపించారు. వాలంటరీ వ్యవస్థను రద్దు చేసి మళ్లీ జన్మభూమి కమిటీలను తీసుకురావాలని చంద్రబాబు నాయుడు ఆలోచనని మహేష్ రెడ్డి అన్నారు. కచ్చితంగా వాలంటరీ వ్యయవస్థ కొనసాగుతుందని, వీరి ద్వారానే ఎన్నికల అనంతరంం పెన్షన్ల పంపిణీ జరుగుతుందని స్పష్టం చేశారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత గుంటూరు జిల్లాలో ఏర్పడిన మొట్టమొదటి ప్రభుత్వ వైద్య కళాశాల పిడుగురాళ్లలోనిదే అని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో చంద్రబాబు నాయుడు కానీ యరపతినేని శ్రీనివాసరావు కానీ ఏ ఒక్క కాలేజీ, హాస్పిటల్, జాతీయ రహదారినైనా గురజాల ప్రాంతంలో నిర్మించారా అని ఎద్దేవాచేశారు. యరపతినేని ప్రకటించిన మేనిఫెస్టో మక్కికి మక్కి తమ మేనిఫెస్టోను కాపీ కొట్టారని ఆయన ఎద్దేవ చేశారు. మున్సిపల్ చైర్మన్ వెంకట సుబ్బారావు, వైస్ చైర్మన్ ముక్కంటి, పట్టణ అధ్యక్షుడు చింత రామారావు, పవన్ రెడ్డి పాల్గొన్నారు.

పేద కార్మికునికి ఇల్లు ఇస్తాం: జీవీ ఆంజనేయులు

విశాలాంధ్ర - వినుకొండ: పట్టణముతో పాటు నియోజకవర్గంలో సొంత ఇల్లు లేని పేద కార్మికునికి ప్రభుత్వం ద్వారా నివేషణ స్థలంతో పాటు ఇంటి నిర్మాణం చేపడతామని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు, వినకొండ అసెంబ్లీ నియోజకవర్గ కూటమి అభ్యర్థి జీవి ఆంజనేయులు హామీ ఇచ్చారు. పట్టణంలోని.... భవన నిర్మాణ కార్మికులు ఆత్మీయ సమావేశం నిర్వహించి జీవి ఆంజనేయులు ముఖ్యఅతిథిగా ఆహ్వానించగా హాజరై భవన నిర్మాణ కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మిక కుటుంబాలకు తీరని అన్యాయం చేసిందన్నారు. నూతన ఇసుక పాలసీ అంటూ జగన్ రెడ్డి ఇసుక కొరత సృష్టించడంతో భవన నిర్మాణ రంగంలోని కార్మికులకు పనులు లేక అనేక ఇబ్బందులకు గురయ్యారని అన్నారు. వందల కోట్ల కార్మిక నిధిని వైసిపి ప్రభుత్వం పక్కదో పట్టించడంతో కార్మిక కుటుంబాలు తీవ్రంగా నష్టపోయారన్నారు. టిడిపి హయాంలో కార్మిక రంగాన్ని అన్ని విధాల ఆదుకోవడం జరిగిందన్నారు. రానున్నది టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వమని, అధికారంలోకి రాగానే ప్రతి పేద కార్మికునికి రెండు సెంట్లు నివేశన స్థలంతో పాటు ఇంటి నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. కార్మికులకు చేరని అన్యాయం చేసిన వైసీపీ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో తగిన విధంగా గుణపాఠం చెప్పాలని ఆయన కోరారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సంద్రపాటి సైదా ,గుర్రం యలమంద,నియోజకవర్గ భవన్ నిర్మాణ కార్మికుల అధ్యక్షులు బత్తుల శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు కారుమంచి మీరా వలి, ఉపాధ్యక్షులు కందా లక్ష్మీనారాయణ, షేక్ మస్తాన్, సెల్లు శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల సొమ్ము దారి మళ్లించి ఈసీపై నిందలా?

జీవీ, మక్కెన సమక్షంలో తెలుగుదేశంలో చేరిన 29 వైసీపీ కుటుంబాలు..

విశాలాంధ్ర - వినుకొండ:అవ్వ, తాతల పింఛన్ల డబ్బుని కూడా సొంతానికి మళ్లించింది కాక ఆ నెపం ఈసీపైకి నెట్టాలని చూస్తున్నారంటూ వైకాపా, జగన్‌పై ధ్వజమెత్తారు. టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు. ఈసీ విధులకు దూరంగా పెట్టిన వాలంటీర్లను పావు లుగా వాడుకుంటూ ఈ విషయంలో గ్రామాల్లో తెలుగుదేశం పార్టీపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. ఈ మేరకు వాట్సాప్ గ్రూపులు, సామాజిక మాధ్యమాల్లో వైకాపా, వారి అనుకూల వాలంటీర్లు చేస్తోన్న అబద్ధపు ప్రచారాన్ని తీవ్రస్థాయిలో ఖండిస్తున్నామన్నారు జీవీ ఆంజనేయులు. ఈసీ వాలంటీర్లను పక్కన పెట్టమన్నప్పటికీ సచివాలయ సిబ్బంది, గ్రామ కార్యదర్శులతో పింఛన్ల పంపిణీ చేపట్టకపోవడానికి నిధుల కొరతే కారణం గానీ, వేరే ఏం లేదన్నారాయన. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారుల ద్వారా యుద్ధ ప్రాతిపదికన పింఛన్ల పంపిణీ చేపట్టాలని డిమాండ్ చేశారు వినుకొండ ఒకటో వార్డు సిద్ధార్థ నగర్‌కు చెందిన 29 కుటుంబాలు ఆదివారం వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. వినుకొండలోని పార్టీ కార్యాలయంలో జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు వారందరికీ తెలుగుదేశం కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వినుకొండ అభివృద్ధిని కాంక్షించే ప్రతిఒక్కరూ ఆంజనేయులు గెలుపునకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు గంధం సుబ్బారావు, వల్లూరి మురళీకృష్ణ, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

పేదలకు నిత్యావసరాలు, చీరలు పంపిణీ

విశాలాంధ్ర-చిలకలూరిపేట : పట్టణంలోని లక్ష్మి నర్సింగ్ స్కూల్ సమీపాన ఉన్న మహమ్మద్ యూసుఫ్ అలీ ఇంటి వద్ద ఆదివారం రంజాన్ పర్వదినం సందర్భాన్ని పురస్కరించుకుని సనా ముస్లీమ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 700 మందికి నిత్యావసరాలు 300 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సనా ముస్లీమ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు మహమ్మద్ యూసుఫ్ అలీ మాట్లాడుతూ రంజాన్ దినాలలో పేదలకు దానం చేయడం పుణ్యమన్నారు. గత 30 ఏళ్లుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు వివరించారు. అతిధిగా హాజరైన ఒయాసిస్ సేవ సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ కందిమళ్ల జయమ్మ మాట్లాడుతూ ప్రతి పేద వాడు రంజాన్ పర్వదినాన్ని ఆనందంగా జరుపుకోవాలని దాదాపు రూ.6 లక్షల విలువైన నిత్యావసర సరుకులు సనా ముస్లీమ్ సొసైటీ వారు పంపిణీ చేసారన్నారు. ముస్లీమ్ సంప్రదాయాలకు అనుగుణంగా సనా సొసైటీ ద్వారా అనేక కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాటన్ రహమాన్, మున్సిపల్ డీఈ రహీం, ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు మారెళ్ల ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

కలిసికట్టుగా పనిచేద్దాం : కొమ్మాలపాటి

విశాలాంధ్ర-పెదకూరపాడు: మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జరుగును సార్వత్రిక ఎన్నికలలో సీఎం చేసేందుకు పెదకూరపాడు నియోజకవర్గంలో కలిసికట్టుగా అన్ని వర్గాలు ప్రజలను చైతన్యం చేసే విధంగా కలిసికట్టుగా పని చేద్దామని పెదకూరపాడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కొమ్మలపాటి శ్రీధర్ అన్నారు. ఆదివారం గుంటూరు ఆయన కార్యాలయంలో నియోజవర్గ ముఖ్యనేతలతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 13న జరిగే సార్వత్రిక ఎన్నికలలో కలిసికట్టుగా పని చేద్దామని అయినా ముఖ్య నేతలకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది సరిపుడి నాగేశ్వరరావు, ఉమ్మడి గుంటూరు జిల్లా మిర్చియార్డు మాజీ చైర్మన్ వెన్న సాంబశివారెడ్డి, కొండవీటి శ్రీనివాసరావు, ఎస్కే మస్తాన్ షరీఫ్, అల్లా బక్షి, జిల్లా మైనార్టీ టీడీపీ కార్యదర్శి షేక్ నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్తకు గుర్తింపునిస్తా : యరపతినేని

విశాలాంధ్ర-పిడుగురాళ్ల: పిడుగురాళ్ల 6వ వార్డుకు చెందిన ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలకు చెందిన సుమారు 75 కుటుంబాలు గురజాల టిడిపి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు సమక్షంలో ఆదివారం తెలుగుదేశంలో పార్టీలు చేరారు. గత ఐదు సంవత్సరాలగా వైసీపీ పాలనపై విసుగు చెంది, తెలుగుదేశం పార్టీ విధానాలు నచ్చి టిడిపిలో చేరుతున్నట్లు వారు తెలిపారు. యరపతినేని పార్టీ కండువా కప్పి వీరిని సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ బడుగు బలహీన వర్గాలకు తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పార్టీ గెలుపు కోసం కృషి చేసిన ప్రతి కార్యకర్తను గుర్తించుకొని వారికి తగిన గుర్తింపు ఇస్తానని ఆయన భరోసా ఇచ్చారు. 6వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బుజ్జి వెంకటరావు ఆధ్వర్యంలో సపావత రాము నాయక్, రమావత్ శ్రీను నాయక్, సీతా నాయక్, దత్తు నాయక్, బాలాజీ నాయక్, శివప్రసాద్, మల్లేశ్వరిభాయ్, శిరీష భాయ్ లక్ష్మీబాయి వాసు నాయక్, సాయి నాయక్ సోము నాయక్, రమణి, కవిత అనూష, ప్రశాంతి, రాజు, ప్రసాదం శ్రీను, కుమారి, పెద్ద మణికంఠ, అంకమ్మ తిరుపతమ్మ, పద్మ, గోపి తదితరులు ఉన్నారు.

భాష్యం ప్రవీణ్ గెలుపునకు కృషి చేయాలి: అర్తిమళ్ళ

విశాలాంధ్ర-పెదకూరపాడు: పెదకూరపాడు నియోజకవర్గ జనసేన,బీజేపీ, టీడీపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి భాష్యం ప్రవీణ్ సూచనల మేరకు పెదకూరపాడు మండల పరిధిలోని తమ్మవరం గ్రామంలో ఆదివారం టీడీపీ జనసేన నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు అర్తిమళ్ళ రమేష్ మాట్లాడుతూ టీడీపీ , జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి భాష్యం ప్రవీణ్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. సరిపుడి బాలకృష్, పోతు గుంట్ల సాంబశివరావు, బెల్లంకొండ గోపాలరావు, మద్దినేని వెంకట సత్యనారాయణ, మాజీ ఎంపీపీ గళ్ళ బాబు, వట్టికూటి శివరామకృష్ణ, ఏటుకూరి బ్రహ్మయ్య, జన సేన మండల పార్టీ అధ్యక్షులు మల్లెల చలపతి రావు, షేక్ అజీముల్ల, పసుపులేటి శేషగిరి, ఫాతిమాబి తదితరులు పాల్గొన్నారు.

సమస్యాత్మక గ్రామాల్లో కవాతు

విశాలాంధ్ర-అమరావతి: రానున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని సమస్యాత్మకమైన గ్రామాలలో బిఎస్ఎఫ్ ఫోర్స్‌తో కవాతు నిర్వహించడమైనది. అందులో భాగంగా ఆదివారం అమరావతి మండలం లోని ఎనికెపాడు, ఉంగుటూరు , లేమల్లె గ్రామాలలో కవాతు నిర్వహించారు. ఈసందర్భంగా సి.ఐ. ఏపీ బ్రహ్మం మాట్లాడుతే ప్రజలు ప్రశాంతమైన వాతా వరణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా వారికి భరోసా ఇవ్వటా నికి, వారికి తగిన రక్షణ కల్పిస్తామన్న నమ్మకాన్ని కలుగ చేయడానికి ఈ కవాతు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎస్ఐ ప్రసాద్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.